# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 13-06-2025 పేజీలు : 6


జగిత్యాల జూన్ 12 జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులు సౌక ర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గత ప్రభుత్వ హయాంలో నూకపల్లి అర్బన్ కాలనీలో నాలుగున్నరవేల డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించారు. ఇందులో 3500 మంది లబ్ధిదారులకు అలాట్ చేశారు. కానీ కాలనీలో తాగునీటి ట్యాంకులు, అంతర్గత రహదారులు పూర్తి కాకపోవడంతో కేవలం 1000 కుటుంబాలు మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివాసం ఉంటున్నాయి. డబుల్ బెడ్ రూం ఇళ్లకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ 70 కోట్ల రూపాయలను విడుదల చేయించినా పనులు సకాలంలో పూర్తి కావడం లేదు. దీంతో డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివసించడానికి చాలా మంది లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. కాలనీలో 4500 కుటుంబాలకు సరిపడా తాగునీటి ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ పనులు పూర్తి కాకపోవడంతో తాగునీటి కోసం జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు 1000 కుటుంబాలు మాత్రమే కాలనీలో నివసిస్తుండగా వారికి కూడా అరకొర నీటి సరఫరా జరుగుతోంది. ఆయా కుటుంబాలు నీటి ట్యాంకర్ పైనే ఆధార పడాల్సిన దుస్థితి నెలకొంది. మరో 3500 కుటుంబాలు ఇళ్లలోకి వస్తే ఇంకా తాగునీటి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. నూకపల్లి డబుల్ కాలనీలో ఇప్పటి వరకు అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పలు చోట్ల రోడ్లు ఇటీవల కురుస్తున్న కొద్ది పాటి వర్షానికే బురదమయం అవుతున్నాయని వర్షాలు తీవ్రంగా ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పూర్తి అయిన రోడ్లతో పాటు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్లు పూర్తి చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



# సమస్యలు 'డబుల్'

- నూకపల్లి అర్బన్ కాలనీలో మౌలిక వసతులు కరువు - పూర్తి కాని నీటి ట్యాంకులు, అంతర్గత రోడ్లు - ట్యాంకర్ నీటిపైనే ఆధారపడుతున్న డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 12, ప్రజా జ్యోతి.**

ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేయడం జరిగింది.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**తాసిల్దార్ శ్రీనివాస్**




**రాయపర్తి జూన్ న్ 12 ప్రజా జ్యోతిః**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సును ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోనీ లబ్ధి పొందాలని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని సన్నూరు జగన్నాథ్ పెల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను ఎస్ సుందర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోనిర్వహిస్తున్న రైతు రెవెన్యూ సదస్సులను చైతన్యగం చేసుకునేందుకు వారి భూ సమస్యలను తెలుపుతూ దరఖాస్తులను అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఐ చంద్రమోహన్, ఏ ఆర్ ఐ సంధ్యారాణి, సర్వేయర్ వీరస్వామి, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య కోసం డిజిటల్ క్లాస్ రూమ్స్

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 12ః** నాణ్యమైన విద్యను అందించడం



కోసం డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ తెలిపారు. గురువారం మండలంలోని నైన్ పాక గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో డిఇఓ రాజేందర్ డిజిటల్ క్లాస్ రూమ్స్ ఓపెనింగ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా డీజీ క్లాసులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపి నాణ్యమైన విద్యను పొందాలని ఈ సందర్భంగా అన్నారు అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కోడెపాక రఘుపతి, ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి సీఎమ్ఓ సామల రమేష్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఊర్మిళ ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ ఉపాధ్యాయులు సదానందం శ్యామ్ అనిల్ విక్రం హసీనా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు



**బయ్యారం, జూన్ 12. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గురువారం మదీనా ఫర్టిలైజర్ షాప్ నందు విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్,లైసెన్స్ ఇన్వాయిస్లు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు,గోడౌన్లు,ప్రతి ఉత్పత్తి విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు తదితర రికార్డులను,గోడౌన్ లలో స్టాక్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.మండలంలో పలు షాపులలో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంజీ,విజిలెన్స్ బృందం సీఐ ఎండీ హస్సన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయడంలో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ పాలకులు విఫలమయ్యారు

**-కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్**

**బయ్యారం, జూన్ 12.ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల సిపిఐ మూడవ మహ సభ సంతులాల్ పోడు తండా గ్రామంలో గంగనబోయిన రాజు,బోడ కాంతి అధ్యక్షతన నిర్వహించారు.మహసభకి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళ పల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి బి.విజయసారది, రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ మహ సభ ప్రారంభిస్తు కామ్రేడ్ గుగులోత్ భద్రు స్థూపవిష్కరణ చేసిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని దాని వాళ్ళ నిరుద్యోగం కూడా పెరిగిపోతోందని విమర్శించారు.మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు.ఈ ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని అన్నారు.స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా




నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగ రెడ్డి మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు నాదెండ్ల పద్మ, మందనపు రాజు,గుగులోత్ రవి నందా, నీలావతి, మౌనిక తోకల వీరన్న, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**- మండల వ్యవసాయ శాఖ అధికారి వీరా సింగ్**

**మరిపెడ,జూన్12(ప్రజాజ్యోతి)ః**
రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని మరిపెడ మండల వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ అన్నారు.మరిపెడ మున్సిపల్ కేంద్రంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా కలిసి విత్తన వ్యాపార డీలర్స్ షాపులు తనిఖీ



చేశారు.పట్టణ కేంద్రంలో సీతారామ ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ షాపును పరిశీలించారు.
షాపులో ఉన్న కాటన్ పాకెట్లను,ఎరువుల బస్తాలను లెక్కించి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.

## పంట మార్పిడి పద్ధతులు పాటించండి-నేల ఆరోగ్యాన్ని కాపాడండి

**-అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓం ప్రకాష్, మాధవి**

రాయపర్తి రైతు వేదిక లో,రాయపర్తి మండలం వరంగల్ జిల్లా లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువారం రాయపర్తి రైతు వేదికలో గురువారం జరిగింది. ఇందులో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. వరి తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలి అన్నారు.అంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు మరియు వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చు అని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు పురుగుమందులు మరియు తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పంట



మార్పిడి అవసరం గురించి తెలియజేశారు ఈ వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించడానికి పంట మార్పిడి ఏ రకంగా సహాయపడుతుంది అదేవిధంగా నేలసారం వృద్ధి అవుతుంది అని వివిధ పంటలలో ఉదాహరణగా సూచించారు వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు, బబ్బెర్లు,మినుములు గాని వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు అవసరాలు నెరవేరుతుంది. ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేలా ఆరోగ్యం మెరుగవుతుంది తద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు అదేవిధంగా చెట్లను పెంచడం వలన వాతావరణ, నేల మరియు నీటి కాలుష్యాన్ని తగ్గించుకొని సుస్థిర ఆదాయాన్ని పొందడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు ఈ కార్యక్రమములో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓంప్రకాష్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ మాధవి, మండల వ్యవసాయ అధికారి జి.వీరభద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామచంద్ర రెడ్డి,వ్యవసాయ విస్తరణాధికారులు రాజేష్, క్రాంతికుమార్, కావ్య , యు. సాయి, పి.మనస్విని మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధిఅర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**

**రాయపర్తి జూన్ 12 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం,ఊకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇండ్లకు గురువారం భూమి పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు పాల్గొని టెంకాయ కొట్టి ప్రారంభించిన మాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇల్లు అందిస్తుందని మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు, మొదటి విడతగా నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇండ్లు ప్రభుత్వం అందిస్తున్నట్టు తెలిపారు.రానున్న రోజుల్లో లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఇండ్లు అందిస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు



ప్రారంభించింది అని తెలిపారు.ఈ కార్యక్రమము లోమండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మాజీ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి,మండల నాయకులు:- పాల శీను,డిజె శీను,నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జలగం నరసయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం, నూనె పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు

**రాయపర్తి జూన్ 12, ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు జలగం నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగావారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా,చందు రామ్‌స్థానిక నాయకులు అయిన తాజా మాజీ



సర్పంచ్ కందికట్ల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటికాయల భాస్కర్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దొమ్మటి రమేష్, పార్టీ ముఖ్య నాయకులు కందికట్ల యకూబ్, కందికట్ల రాజు కుమార్, పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను వేరుగా అందించాలి

**- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే- 43వ డివిజన్ పరిధి రంగశాయిపేటలో స్వచ్ఛ ర్యాలీ**



**వరంగల్ సిటీ, జూన్12(ప్రజాజ్యోతి):** ప్రజలు తడి పొడి చెత్తను వేరుగా అందించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం నగర పరిధి 43వ డివిజన్ పరిధి రంగశాయిపేటలో సత్యనారాయణ కాలనీ యందు వంద రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహ యాజమానులు తమ వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు తడి పొడి చెత్తను వేరుచేసి విడిగా అందించాలని కోరారు. తడి చెత్తను ఇంటిలోనే మెన్యూర్ (ఎరువు)గా తయారు చేసుకొని ఇంటిలోని మొక్కలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చునని తద్వారా చెత్త పరిమాణాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదం అవుతుందని పొడి చెత్త యందు ప్లాస్టిక్ సంబంధ వ్యర్థాలను వేరు చేసి పరిశ్రమలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. చెత్త ను డ్రైనేజ్ లలో వేయడం వల్ల మురికి నీరు అక్కడే నిలిచిపోయి దోమల వ్యాప్తికి ఆస్కారం ఉంటుందని సమగ్ర శానిటేషన్ నిర్వహణకు ప్రజల నుండి సహకారం అవసరం అని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఏంహెచ్ఓ డా.రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రామ్ శ్రీనివాస్, కాలనీల అభివృద్ధి అధ్యక్షుడు కర్నె రవీందర్, వినాయక కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు, రాంబాబు, శ్రీనివాస్ గుప్తా మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**మరిపెడ,జూన్12(ప్రజాజ్యోతి):** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని



వీరబోయిన మురళి కి చెందిన పాడి గేదె బుధవారం మేతకు వెళ్లి గాలికి తెగిపడిన విద్యుత్ వైర్లకు తగిలి చనిపోవడం జరిగింది.గేదె విలువ సుమారు 80.000/-ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని మురళి వేడుకుంటున్నాడు.

## బీసీ ప్రజాసంఘం రాష్ట్ర సెక్రెటరిగా గుడికందుల వీరేశం

**-నాయిని భారత్ వాసం సాంబయ్య వేల్పుల అనిల్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపిన వీరేశం**

**సంగెం,జూన్12(ప్రజాజ్యోతి):** బీసీ ప్రజా సంఘం రాష్ట్ర సెక్రెటరిగా



మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గుడికందుల వీరేశంను నియమిస్తూ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షుడు నాయిని భారత్ గురువారం రోజున నియామకపత్రం అందజేశారు.జిల్లాలోని ఓ సిటీలో రాష్ట్ర బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షుడు నాయిని భారత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంగెం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన వీరేశంను రాష్ట్ర సెక్రటరీగా నియమించినట్లు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి నన్ను సెక్రెటరిగా నియమించినందుకు నాయిని భారత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య,సంగెం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ కు రుణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ రాష్ట్ర కార్యదర్శి చిత్తారి రజిత-సంజీవ్ కుమార్,తదితరులు ఉన్నారు.

## మిల్స్ కాలనీ సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వరంగల్ సిటీ, జూన్12(ప్రజాజ్యోతి):** వరంగల్ డివిజన్ పరిధిలోని



మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై బొల్లం రమేష్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం లోని రంగశాయిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కిల వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ ఆధ్వర్యంలో సిఐని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కృషి చేయాలని కోరారు. సీఐ ని కలిసిన వారిలో దామరకొండ కరుణాకర్, పాల రంజిత్, కలకోట్ల రమేష్, పాలకుర్తి సుమన్, ఈదుల బిక్షపతి, పూసల కిరణ్, పిఎసిఎస్ సీఈవో ఎస్ క్రాంతి, తోటకూరి నరసయ్య ఉన్నారు.

## బడిబాటను విజయవంతం చేద్దాం

**మహాముత్తారం,జూన్ 12. ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని స్థానిక



ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో గురువారము నూతన విద్యా సంవత్సరము ప్రారంభం సమయంలో విన్నుత రీతిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా డిటిఏఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి వివో శైలజ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రకాష్ లు పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ వివో శైలజ అయిత తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు.పిల్లల భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్య నిర్మితమవుతుందని వివరించారు.పిల్లలకు ఉచితంగా రెండు జతల బట్టలు మరియు పుస్తకాలు వర్క్ బుక్కులు నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని అన్నారు.నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే నేర్పించడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థిని విద్యార్థులను పంపించి ప్రభుత్వ పాఠశాలల పటిష్టం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంసింగ్ కవిత ,అపర్ణ అనిల్, శారద, దేవ్ సింగ్,రోజా శ్రీను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేటు పాఠశాలలు వద్దు

**-ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి**

**లింగాల గణపురం, జూన్, 12 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుందారం గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామంలో చాలా మంది తల్లిదండ్రులు మన పిల్లల భవిష్యత్తు కోసం మంచి చదువు కావాలనే ఆతురతతో ప్రైవేటు పాఠశాలలవైపు చూస్తున్నారు. అయితే ఈ నిర్ణయం తీసుకునే ముందు కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రతి తల్లి, తండ్రి, పెద్దలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రైవేటు పాఠశాలలు ఆకర్షణీయంగా కనిపించినప్పటికీ, మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం లక్షలాది మంది పోటీపడతారు. వీరిలో అత్యంత తెలివితేటలు, జ్ఞానం కలిగిన కొద్దిమంది మాత్రమే ఎంపికవుతారు. అలాంటి ఉత్తమ ఉపాధ్యాయులు మన గ్రామ పంచాయతీ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. వారి విద్యా నైపుణ్యం, అనుభవం మన పిల్లలకు ఉత్తమమైన విద్యను అందించగలవు. కానీ, చాలామంది తల్లిదండ్రులు ఈ విషయాన్ని పట్టించుకోకుండా, దూరంగా 10-15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తున్నారు. ఈ ప్రైవేట్ పాఠశాలల్లో చాలామంది ఉపాధ్యాయులు తగిన విద్యార్హతలు కూడా కలిగి ఉండకపోవచ్చు. వారి బోధనా నైపుణ్యం, మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల తో పోలిస్తే చాలా తక్కువగా ఉంటుంది. అందుకే, మన పిల్లల భవిష్యత్తు కోసం సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉపాధ్యాయులతో సమస్యలుంటే, సరైన చర్యలు తీసుకోండి కొన్నిసార్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయానికి రాకపోవడం లేదా బోధనలో శ్రద్ధ తీసుకోకపోవడం వంటి సమస్యలు ఎదురవవచ్చు. అలాంటి సందర్భాల్లో, వెంటనే నిరాశ చెంది ప్రైవేట్ పాఠశాలల వైపు చూడకండి. ముందుగా ఆ ఉపాధ్యాయులతో సమస్య ఉంటే గౌరవపూర్వకంగా మాట్లాడండి. ప్రైమరీ స్కూల్‌లోనే పిల్లలకు ఇంగ్లీష్ నేర్పించాలని ప్రైవేటు పాఠశాలలకు పంపడం మంచి ఆలోచన కాదు. నేను నేనేమీ ప్రైవేటు పాఠశాలలో చదువుకోలేదు. నా చదువు ప్రభుత్వ పాఠశాలల్లోనే జరిగింది, కానీ నేడు నేను అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడగలను. ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ప్రైవేటు పాఠశాలలు తప్పనిసరి కాదు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు కూడా ఇంగ్లీష్‌ను సమర్థవంతంగా నేర్పగలరు, మరియు పిల్లలు స్వీయ-అభ్యాసం, చదువు పట్ల శ్రద్ధతో ఇంగ్లీష్‌లో నైపుణ్యం సాధించవచ్చు. ప్రైవేటు పాఠశాలల ద్వారా వచ్చే ప్రమాదాలుప్రైవేటు పాఠశాలలకు చిన్న పిల్లలను పంపడం వల్ల ఆర్థిక భారంతో పాటు, ఇతర ప్రమాదాలు కూడా ఉన్నాయి. దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లడానికి పిల్లలు రవాణా సాధనాలను ఉపయోగించాల్సి వస్తుంది. ఈ ప్రయాణంలో రోడ్డు ప్రమాదాలు, కిడ్నాపింగ్ వంటి భయంకరమైన సంఘటనలు



జరిగే అవకాశం ఉంది. మన పిల్లలకు ఏదైనా జరిగేవరకు "ఏమీ కాదులే" అని అనుకుంటాం, కానీ ఏదైనా జరిగిన తర్వాత ఎంత ఏడ్చినా ప్రయోజనం లేదు. మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తాయి, ఎందుకంటే అవి స్థానికంగా ఉంటాయి మరియు పిల్లలు దూర ప్రయాణం చేయాల్సిన అవసరం ఉండదు. ఆర్థిక భారం మరియు ఇతర ప్రయోజనాలు ప్రైవేటు పాఠశాలలకు పంపడం వల్ల ఆర్థిక భారం చాలా ఎక్కువగా ఉంటుంది. ఫీజులు, రవాణా ఖర్చులు, యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటివి మీ ఆదాయంలో పెద్ద భాగాన్ని ఖర్చు చేయవలసి వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలు ఉచిత విద్యను అందిస్తాయి, అంతేకాకుండా పుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను కూడా అందిస్తాయి. ఈ ఆర్థిక ప్రయోజనం మీ కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తుంది. అంతేకాదు, మన గ్రామంలోని పాఠశాలలో చదివే పిల్లలు స్థానిక సమాజంతో ఎక్కువగా అనుసంధానం అవుతారు. దూరంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలకు వెళ్లడం వల్ల పిల్లలు రవాణా సమయంలో అలసిపోవడం, స్థానిక సంఘంతో సంబంధం తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అంతేకాక, ప్రైవేటు పాఠశాలలు తరచూ వాణిజ్య దృక్పథంతో నడుస్తాయి, ఫలితంగా విద్య కంటే లాభం మీద ఎక్కువ దృష్టి పెడతాయి. ఇది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోవడానికి దారితీయవచ్చు. సమాజ బాధ్యత మరియు దీర్ఘకాలిక ప్రయోజనాలుమన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. మనం స్థానిక పాఠశాలలకు మద్దతు ఇస్తే, అవి మరింత మెరుగైన విద్యా కేంద్రాలుగా మారతాయి. ఇది మన గ్రామంలోని అన్ని పిల్లలకు మంచి విద్యను అందిస్తుంది మరియు గ్రామం యొక్క మొత్తం అభివృద్ధికి సహాయపడుతుంది. ప్రభుత్వ పాఠశాలలు ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, స్కాలర్‌షిప్‌లు వంటి సౌకర్యాలను అందిస్తాయి, ఇవి పేద కుటుంబాలకు గొప్ప వరం. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లడం వల్ల పిల్లలు గ్రామ సంబంధాల , నుండి దూరమవుతారు. స్థానిక పాఠశాలల్లో చదివే పిల్లలు గ్రామంలోని ఇతర పిల్లలతో కలిసి ఆడుకుంటూ, గ్రామ సమాజంలో భాగమై, భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి తోడ్పడే అవకాశం ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ కుమార్, అనురాధ అంగన్వాడీ టీచర్స్ శాంత కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు త్వరితంగా పరిహారం చెల్లించండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్‌జూన్ 12 (ప్రజా జ్యోతి) :** ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూములు అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం త్వరిత గతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి తో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు లో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలాల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు పెండింగ్లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వం



భూపట్టాలుఅందజేసిన 863 మందికి బ్రాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కే యం టి పి జోనల్ మేనేజర్ స్వామి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి,తాసిల్దార్లు నాగేశ్వరరావు రాజ్ కుమార్, మొహమ్మద్ ఇక్బాల్, రియాజుద్దీన్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానవునికి సంపూర్ణ ఆరోగ్యం

**- ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్**

**హనుమకొండ, జూన్12(ప్రజాజ్యోతి):** ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో హన్మకొండ విజయ టాకీస్ రోడ్డులోని శ్రీ సద్గురు శివానంద వేద మండపంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ ని గురువారం రాజయోగిని బ్రహ్మకుమారిలు సవిత, విమల, శ్రీదేవి లు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సుమారు 157 గ్రామాలలో ఉచిత యోగ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నానని తెలిపారు. భారతదేశంలో పుట్టిన యోగ నేడు విశ్వవ్యాప్తం కావడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి యోగాను భారతీయులందరూ తమ యొక్క నిత్యజీవితంలో భాగం చేసుకుని ఉదయం మరియు సాయంత్రం 30 నిమిషాల పాటు చేయగలిగితే దీర్ఘకాలిక రుగ్మతలైన బిపి, షుగర్, అల్సర్, అస్తమా, థైరాయిడ్, నిద్రలేమి తగ్గుతాయని తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక శారీరక , ప్రశాంతత లభిస్తుందని ధ్యానం చేయటం వల్ల విద్యార్థినీ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు జితేందర్ , ప్రముఖ డాక్టర్లు ప్రమీల దేవి, వంశీకృష్ణ, ప్రవీణ్ కుమార్, వశిష్ట మరియు అధిక సంఖ్యలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.



# భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**-బయ్యారం తహశీల్దార్ నాగరాజు.**

**బయ్యారం,జూన్ 12.ప్రజా జ్యోతి:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం తహశీల్దార్ నాగరాజు అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో,దర్మాపురం రెవిన్యూ పరిధిలో గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు. అనంతరం రైతుల నుండి బయ్యారం 116,ధర్మాపురం 103 వినతులు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్,రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలలు పున: ప్రారంభం విద్యార్థుల్లో సంతోషం

**పాఠశాల రీఓపెనింగ్ రోజే విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ**

**విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.**

**గ్రామ పంచాయతీ కార్యదర్శి అఖిల.**

**ఎల్కతుర్తి జూన్ 12 ప్రజా జ్యోతి:**ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం నేడు జూన్ 12 న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున:ప్రారంభం అయిన సందర్భంగా దండేపల్లి గ్రామం పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది ఉపాధ్యాయులు విద్యార్థుల కు పాఠశాల రీ ఓపెనింగ్ రోజే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్,స్వీట్స్,పంపిణీ చేసారు,విద్యార్థులు వారి తల్లి దండ్రులకు నూతన ఉత్సాహాన్ని అందించారు గ్రామస్తులు పిల్లలు తమ పాఠశాల పండగ వాతారణంగా ప్రారంభం కావడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి అఖిల, పాఠశాల ప్రాధనోపాధ్యాయులు కే రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆవుసుల కుంట మత్తడి నీళ్లు పోకుండా అడ్డంకి

**భీమదేవరపల్లి జూన్ 12 ప్రజా జ్యోతి...**
కొత్తపల్లి గ్రామ శివారు లోనిఅవుసులోని కుంట నుండి గ్రావిటీ ద్వారా దామెర బండ చెరువులోనికి పోయే మత్తడి నీటిని సక్రమంగా మత్తడి పోయగా, గత ప్రభుత్వం లో రోడ్డు పక్కనుండి కందకం తీయగా అట్టి మత్తడి నీళ్ళు అట్టి కందకం గుండా పోయి ప్రస్తుత గోపాల్పూర్ గ్రామ చెరువుకు వెళ్ళేవి, కానీ నిన్న రోజున ఆ కాలువ ద్వారా నీళ్లు పోకుండా కనీసం మూడు కిలోమీటర్ల దూరం నుండి వ్యవసాయ భుముల్లోనుంచివెళ్ళేలా దారి మళ్లిస్తున్న కొత్తపల్లి గ్రామ రైతు ప్రభుత్వంఅధికారంలో ఉంది మినిస్టర్ మావారే అనే అండ చూసుకుని తన ఇష్టా రాజ్యముగావ్యవహరిస్తున్న నాయకులు. గతంలో కెసియార్



హయాంలో ఈ కుంటలోనికి చుట్టూపక్కల రైతులందరూ నీరు వచ్చేలా కాలువ తీయగా, తన ఫామాయిల్ చెట్లు నీరుఎక్కువైతే ఎండిపోతాయని ఎండాకాలంలో బావులలోనీళ్ళు అడుగంటే స్థితిలో ఉన్నా కూడా రైతుల బాధలను పట్టించుకోకుండా దేవాదుల కాలువద్వారా వచ్చే నీటిని అడ్డుకుంటున్నాడు. వీరిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ కోరుతున్నారు.

# లక్ష రూపాయల విలువ గల పాడి ఆవు మృతి

**భీమదేవరపల్లి జూన్ 12 ప్రజా జ్యోతి...** సుమారు లక్ష రూపాయల




విలువ గల పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తకొండ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. భీమదేవరపల్లి పశువైద్యాధికారిని కథన%శీ% ప్రకార%శీ% కొత్తకొండ గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి యాదగిరి చెందిన పాడి ఆవు మృతి చెందినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఆవు మృతిచెందడంతో బాధితులు రోదిస్తున్నారు. ఆవు మృతి మృతికి గల కారణాలు తెలియ రాలేదు.బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బీసీ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభించిన ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, ఎంఈఓ చదువుల సత్యనారాయణ

**ఎల్కతుర్తి జూన్ 12 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలను గురువారం రోజున స్థానిక ఎంపీడీవో. ఎంఈవో చదువుల సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయుల బృందం స్థానిక కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో పునః ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ కుమార్ ఎంఈవో చదువుల సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఘనంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ రెండు స్కూల్ యూనిఫార్మ్స్ అందజేశారు ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ. బీసీ ప్రాథమిక పాఠశాలలో అందిస్తున్న మౌలిక వసతుల గురించి విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థిని యొక్క భవిష్యత్తును ఆలోచించి నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులకు పిల్లలను ఎక్కువ సంఖ్యలో స్కూలుకు పంపించాలని బీసీ స్కూల్లో చదివిన పిల్లలు గురుకులాలకు 14 మందికి సీటు వచ్చినందుకు ప్రభుత్వ పాఠశాలకు గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



ఎల్కతుర్తి మండల ఎంపిడివో విజయ్ కుమార్ ఎల్కతుర్తి మండల ఎంఈవో చదువుల సత్యనారాయణ ఉపాధ్యాయురాలు వంటల విజయ. ఏ సరేష్, ఎం రమాదేవి, ప్రేమలత, ఉషారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, గొడిశాల రాజయ్య గౌడ్, శనిగరపు సరూప, శనిగరపు వెంకటేష్, అంబాల స్వామి, వీరాచారి, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పునః ప్రారంభంలో విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం



**భీమదేవరపల్లి జూన్ 12 ప్రజా జ్యోతి....**
స్కూల్ రి ఓపెనింగ్ సందర్భంగా 5వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థినులను ఆత్మీయంగా ఉపాధ్యాయ బృందం ఆహ్వానం పలికారు. గురువారం మండలంలోని వంగర గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు స్వాగతం పలికి పీఎం శ్రీ లో భాగంగా తీసుకున్న సెల్ఫీ పాయింట్ ఉయ్యాల లో పిల్లల్ని కుచ్చోబెట్టి తల్లితండ్రులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా ,ఏటీపీ భార్గవి , ఏ సి ఓ అముక్త ,వీణ, జ్యోతి, అర్చన, పూర్ణప్రకాష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రారంభించిన ఎస్ ఓ పల్లె అనితాదేవి

**ఎల్కతుర్తి జూన్ 12 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ వో పల్లె అనిత దేవి మాట్లాడుతూ. పిల్లలకు పోషక ఆహారాన్ని అందించడం నాణ్యమైన విద్యా బోధన అందించి వాళ్ల కలలు నెరవేరేటట్టుగా విద్యావంతులుగా చేయడమే మా లక్ష్యం వాళ్ల వాళ్ల గోల్స్ ప్రకారం తీర్చిదిద్ది వాళ్ళను మాకంటే పై స్థాయిలో చూడాలని పిల్లలకు పాఠ్యపుస్తకాల యూనిఫామ్స్ నోట్ బుక్స్ పిల్లలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వో పల్లె అనితాదేవి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇన్చార్జులు శ్రీలక్ష్మి



ఇందిరా ఉపాధ్యాయులు జయసుధ ఆసియా అనురాధ విజయ, కల్పన, స్వరూప, రాజమణి,ఆయాలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను
# సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య**
**గణపురం ప్రజాజ్యోతి జూన్ 12**



ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. ప్రాథమిక పాఠశాల గణపురం లో గురువారం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఎంఈఓ ఉప్పలయ్య ఏఎపిసి చైర్మన్ దూడ పాక రజిత ల చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే ఉచిత దుస్తులు, ఉచిత పుస్తకాలు ,మధ్యాహ్న భోజనం ,కంప్యూటర్ ద్వారా విద్యా బోధన , ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన,ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు అందించడం జరుగుతుందని గ్రామంలోని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపీపీ ఎస్ గణపురం పాఠశాలను ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి రాష్ట్ర పరిశీలకులు సందర్శించారు ప్రభుత్వ పాఠశాలలో నే విద్యార్థులకు సరైన విద్య అందించబడుతుందని ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం ఏ ఐ ఆధారిత విద్యాబోధన కంప్యూటర్ ల్యాబ్ మొదలగు అన్ని వసతులతో కూడిన విద్య అందించబడుతుందని ఆయన అన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య బదిలీ..

## నూతన కలెక్టర్ గా స్నేహ శబరిష్..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐఏఎస్ ల బదిలీల్లో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సంగారెడ్డి జిల్లా కు బదిలీ కాగా హనుమకొండ జిల్లాకు నూతన కలెక్టర్ గా స్నేహ శబరిష్ కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా వరంగల్ జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకిడే బదిలీపై కరీంనగర్ వెళ్లగా వారి స్థానంలో కరీం నగర్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ను నియ మిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## కార్పొరేట్ స్కూల్‌లకు దీటుగా

# ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన..

**పరకాలలో పాఠశాల పున ప్రారంభ వేడుకలు..**







**పరకాల జూన్ 12 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పాఠశాల పునః ప్రారంభం పండగ వాతావరణంలో చేయాలని ఉత్తర్వులు జారీ చేసినందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ద ఆంజనేయులు మండల విద్యాశాఖ అధికారి రమాదేవి హాజరై విద్యార్థులను ఘన స్వాగతం పలుకుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకుఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. పిల్లలందరూ క్రమశిక్షణతో మెలగాలని ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఇస్తానని అన్నారు. అనంతరం మండలంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలువేరు సురేందర్ మరియు నాగారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నామాని సాంబయ్య లను శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల ప్రత్యేక అధికారి మరియు యంపీడీఓ చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాం,పాఠ్య పుస్తకాలు మరియు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ అధికారి మాధవి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్లు ఆశావర్కర్లు ,విఓలు,తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్**





**పరకాల. జూన్ 12, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని, దీంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర అలయకమిటి చేర్మెన్ కొలుగురి రాజేశ్వర్ రావు, సమన్వయ కమిటి సభ్యులు చందుపట్ల రాఘవ రెడ్డి, 9 వ వార్డ్ ఇంచార్జ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దార్న వేణుగోపాల్, సిలువేరు చిరంజీవి, వెలదండి సురేష్, 9 వార్డ్ ఆఫీసర్, బాషబోయిన మొగిలి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన ఆర్డిఓ



**పరకాల జూన్ 12 (ప్రజా జ్యోతి) :** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ , నాగారం సెక్టార్, పరకాల మండలం, పోచారం గ్రామంలో,ప్రీ స్కూల్ చిన్నారులకు అక్షరాభ్యాసం,అంగన్వాడి కేంద్రం లో పోషణ వాటిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డిఓ కె నారాయణ ,పరకాల ఎంపీడీవో ఆంజనేయులు, ఎమ్మార్వో విజయలక్ష్మి , నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి ,పోచారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ హాజరై మూడు సంవత్సరముల చిన్నారులకి అక్షరాభ్యాసం చేయించటం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా చిన్నారులకు ఆకర్షించే విధంగా సౌకర్యవంతంగా, సురక్షితంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని చిన్నారులకు ఆటపాటలతో విద్యా నేర్పుతూ, పోషకాహారం అందించటం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ 3నుండి 5సంవత్సరాల చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచారం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ , అంగన్వాడీ టీచర్స్, భాగ్యలక్ష్మి, మంజుల, శాంత, కారోబార్ సంతోష్ కుమార్, అంగన్వాడి హెల్పర్స్, కమిటీ సభ్యులు, చిన్నారుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## ఆకుల రవిని పరామర్శించిన సిరికొండ మధుసూదనా చారి

**గణపురం ప్రజా జ్యోతి జూన్ 12**





నిమ్స్ హాస్పిటల్లో ఆకుల రవి చెల్పూర్ గ్రామ వాస్తవ్యులు, నిమ్స్ హాస్పటల్లో గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆకుల రవి ని పరామర్శించిన తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకులు శ్రీ సిరికొండ మధుసూదన చారీ వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని డాక్టర్లకు సూచించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## భూమాత రైతు సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడిగా కాడపాక శ్యామ్

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



ఉద్యమకారుడిగా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ,ప్రజా సమస్యల కోసం కృషి చేస్తున్న నాకు భూమాత రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్,అన్నం పెట్టే రైతన్నకు అండగా ఉండి, రైతన్న సమస్యలు పరిష్కారానికి,భూమాత రైతు సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ములుగు జిల్లా అధ్యక్షుడు బండారి ప్రశాంత్ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాడపాక శ్యామ్ మాట్లాడుతూ.. ధరణితో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని రైతాంగానికి అండగా ఉంటూ భూమాత రైతు సంక్షేమ సంఘం తరపున వారధిగా పనిచేస్తానని తెలిపారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను నమ్మకంతో పనిచేస్తూ రైతుల సమస్యలపై కృషి చేస్తానని అన్నారు. నామీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన,రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్,జిల్లా అధ్యక్షుడు బండారి ప్రశాంత్ లకు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాదాపురంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**దేవరుప్పుల జూన్ 12, (ప్రజాజ్యోతి):**




చిన్నారుల ఆరోగ్యం, విద్య, మానసిక అభివృద్ధి కోసం ప్రతి తల్లి తండ్రి అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని అంగన్వాడి టీచర్ విజయ అన్నారు. దేవరుప్పుల మండలం మాదపురం గ్రామంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ పథకాలు, పోషకాహార కార్యక్రమాలు, మహిళా శిశు సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. హెడ్ మిస్టర్ లలిత, అంగన్వాడి టీచర్లు విషయ, రజిత, తదితరులున్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి: సరస్వతి

**రఘునాథపల్లి జూన్ 12, (ప్రజాజ్యోతి):**

అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సెక్టార్ సూపర్వైజర్ సరస్వతి అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలం బాలాజీ పేట గ్రామంలో నిర్వహించిన అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ పిల్లల ఇంటిని సందర్శించి ప్రీ స్కూల్ నమోదు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ.. 3-5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలన్నారు. అలాగే గ్రామస్తులకు, పిల్లల తల్లి తండ్రులకు కిచెన్ గార్డెన్ పై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ఎండి ఆతర్ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తదితరులున్నారు.